**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 9 మార్చి 2025 పేజీలు : 6 వేల : 2.00


## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మరో శుభవార్త



మహిళా సాధికారత దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది. కోటి మంది మహిళామణులను కోటీశ్వరులను చేయడవే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వివిధ పథకాలు ప్రారంభిస్తున్నారు.ఇందులోభాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి8న ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రారంభించబోతోంది రేవంత్ ప్రభుత్వం. అదే విధంగా ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ అమలు చేయనుంది.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటించింది. 2.5 శాతం డిఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్నిమహిళలు ఉచితంగా వినియోగించుకున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం తరువాత ప్రతి రోజూ దాదాపు 14 లక్షల మంది మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగింది. అయినా సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

## మహిళలకు రూ.2,500 హామీ ఏమైంది?



మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్న వాగ్దానం ఎక్కడ పోయిందని, 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీ ఇస్తామన్న హామీ ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. "మహిళా శక్తి అంటే మహిళా దినోత్సవం నాడే రూ.కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకోవడం కాదు. ఆచరణలో చూపాలి. వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. అధికారంలోకి వస్తే బెల్టు షాపులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారు. మద్యం ఏరులై పారి మహిళల జీవితాలు ఛిద్రమవుతున్నా పట్టించుకోవడం లేదు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయకుండా మహిళా దినోత్సవం నాడు మాత్రమే 'మహిళలను శక్తి'గా మారుస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు, పెద్ద పెద్ద ప్రకటనలు, సభలు, సమావేశాలు పెడితే నమ్మేదెవరు..?" అని సంజయ్ ఒక ప్రకటనలో నిలదీశారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## కాలువలోకి దూసుకెళ్లిన కారు...

## ఒకే ఫ్యామిలీలో ముగ్గురు మృతి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక శివారు సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ లో కారు పడిన ఘటనలోఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ కుటుంబ సభ్యులుగా గుర్తించారు పోలీసులు.హనుమకొండలో నివాసం ఉంటూ ఎల్ ఐసీలో డెవలప్ మెంట్ ఆఫీసర్ గా పనిచేస్తున్నాడు సోమారపు ప్రవీణ్. మార్చి 8న ఉదయం ప్రవీణ్ తన తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి,కుమారుడు హర్షవర్దన్ తో కలిసి హనమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరారు. మార్గమధ్యంలో కారు డ్రైవ్ చేస్తున్న ప్రవీణ్ కు గుండెపోటు రాగా..చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నించాడు. గుండె నొప్పి ఎక్కువై కారు అదుపు తప్పి ఎస్సారెస్పీ కాల్వలోకి దూసుకెళ్లింది. కారుతో సహా ప్రవీణ్, చైత్ర సాయి(4) సాయి సాయివర్ధన్ (2 ) గల్లంతు కాగా భార్య కృష్ణ వేణిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. గల్లంతైన ముగ్గురు తండ్రీ కొడుకు కూతురు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## గబ్బర్ సింగ్ పాటతో..

### పోలీస్ కమిషనర్ కు సహచర పోలీసుల వీడ్కోలు




**–శాంతిభద్రతల పర్యవేక్షణలో తనదైన మార్క్...**

చీఫ్ సెక్రటరీ తీసుకుని నిర్ణయంతో కరీంనగర్ సీపీగా పనిచేసిన అభిషేక్ మహంతి బదిలీపై వెళ్తున్నారు. ఇన్ని రోజులపాటు కరీంనగర్ జిల్లాకు ఆయన అందించిన సేవలకు గానూ సహచర పోలీసులు ఘనంగా సెండాఫ్ ఇచ్చారు. " దేఖో దేఖో గబ్బర్ సింగ్" అనే పాటకు అందరూ కలిసి డ్యాన్సులు వేశారు. అభిషేక్ మహంతిని భుజాలపైకి ఎత్తుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. భుజాలపై మోస్తూ.. పాటకు స్టెప్పులు వేస్తూ.. సందడి చేశారు. సహచర పోలీసుల ఆనందాన్ని కాదనలేక అభిషేక్ మహంతి కూడా వారితో కలిసి నవ్వులు చిందించారు. తనను భుజాలకు ఎత్తుకుంటున్నప్పుడు వద్దని వారించారు. తీవ్ర ఒత్తిడితో కూడుకుని ఉండే పోలీసులు.. ఎన్ని సంవత్సరాలు పాటు తమకు బాస్ లా వ్యవహరించిన అభిషేక్ మహంతి సెండాఫ్ పార్టీలో ఫుల్ గా ఎంజాయ్ చేశారు. ఇక దీనికి సంబంధించిన వీడియో కరీంనగర్ పోలీస్ గ్రూపులలో తెగ సందడి చేస్తోంది. కరీంనగర్ సీపీగా పని చేసిన అభిషేక్ మహంతి ఉన్నన్ని రోజులు నిక్కచ్చిగా వ్యవహరించారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో తనదైన మార్క్ ప్రదర్శించారు. ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టారు. భూ దందాలు, కబ్జాలు జరగకుండా ఉక్కు పాదం మోపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేశారు. అందువల్లే అభిషేక్ మహంతి సూపర్ కాప్ గా కరీంనగర్ జిల్లా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.

## ఎక్సైజ్ ఆఫీసర్ల సస్పెన్షన్..




విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఎక్సైజ్ ఆఫీసర్లను ప్రభుత్వం సస్పెండ్? చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, ఇన్స్ పెక్టర్ గులాం ముస్తఫాను సస్పెండ్ చేశారు.పట్టణంలోని చిత్ర బార్ అండ్ రెస్టారెంట్ కు నిబంధనలకు విరుద్ధంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండానే 2బి లైసెన్స్ రెన్యువల్ చేసి క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించారు.చిత్ర బార్ విషయంలో తప్పుడు వివరాలను సమర్పించి లైసెన్స్ రెన్యూవల్ చేశారని గుర్తించారు. ఇద్దరు అధికారులు రూల్స్?కు విరుద్ధంగా వ్యవహరించారని తేలడంతో వేటు వేశారు. ఇదిలాఉంటే ట్రేడ్ లైసెన్స్ లేదనే కారణంతో రెండు నెలల కింద చిత్రబార్ ను మూసివేశారు.

## జిల్లా అబ్కారీ శాఖ అధికారి, ఎస్. పంచాక్షరి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా సస్పెన్షన్

**రాజన్న సిరిసిల్ల, మార్చి-08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిత్ర రెస్టారెంట్ అండ్ బార్ సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు మరియు నియమ నిబంధనలు పాటించకుండా ట్రేడ్ లైసెన్స్ లేకుండానే 2 బి లైసెన్స్ రెన్యువల్ చేసి, క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తూ జిల్లా యంత్రాంగానికి ఇబ్బందులు గురి చేసినందుకు గాను సిరిసిల్ల జిల్లా అబ్కారీ శాఖ అధికారి ఎస్. పంచాక్షరి, తప్పుడు వివరాలు నివేదికలను సమర్పించినందుకు గాను ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్




**-2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి...**

**రాజన్న సిరిసిల్ల మార్చి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్., ఐపీఎస్ తెలియజేసారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్. శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ ఐపీఎస్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన ప్రణవ్..



**-త్వరలోనే ఇళ్ళందకుంట ఆలయ కమిటీ ఏర్పాటు...**
**-హుజురాబాద్ లోని దేవాలయాల సమస్యలపై వినతి పత్రం అందజేత...**
**-రాములోరి కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు...**

**హుజురాబాద్, మర్చి8(మనవార్త )**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయల అర్చకుల సమస్యలపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి,బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని,దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**-మహిళలు తమ శక్తిని చాటుకోని మహిళా సాధికారత సాధించాలి...**
**-ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్....**

**వేములవాడ మార్చి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బెట్ట ప్రవీణ్)**
నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భంగా వేములవాడ బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ మున్నూరు కాపు సంఘంలో బీసీ సాధికారిత సంఘం నేతలు పలువురు మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనీ ,అందుకు గాను బీసీ సాధికారిత సంఘం అండగా ఉంటుందని, మహిళా హక్కులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని,పలు సమస్యలు వచ్చినప్పుడు మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని అందుకు బీసీ సాధికారిత సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తుందని పొలాస నరేందర్ అన్నారు.సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ కార్యదర్శులు,ముదాం మంజుల, అమిషెట్టి లహరి ,జిల్లా మహిళ నేతలు కూసం సాధన, ఉయ్యాల లహరి లతో పాటుగా బీసీ సంఘం నేతలు ముధాం తిరుపతి, పిన్నింటి హన్మాండ్లు,సి హెచ్.రామస్వామి గౌడ్,చెను హేలపతి, ఉయ్యాల భూమయ్య గౌడ్, ఏ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ సృష్టికి మూలం అయినా మహిళా ను గౌరవించలి



**హనుమకొండ మార్చ్ 8(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ సుబేదారి స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బంది ని సత్కరించి. సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు. మరియు ప్రపంచానికే స్త్రీపట్ల గౌరవం నేర్పిన భారత్ లో నేడు స్త్రీ ల పై అకృత్యలు, హింస పెరుగుతుండడం ఆందోళన కల్పించే విషయం,సమాజం లో మహిళలు ఇంకా అత్యున్నత శిఖరాలకి చేరి అసమానతలు లేని సమాజం గా మార్పు రావాలని కోరుకున్నారు.

## శోభాయమానంగా స్వర్ణగేరీశున్ని వసంతోత్సవ సేవ....



**-అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు స్వామివారి నిత్యకాంకర్యాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. నేడు శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. నేటి ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలు



**-ఎకరానికి 25వేల రూపాయల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలి...**
**-పాడి రైతులకు మదర్ డైరీ బిల్లులు వెంటనే చెల్లించాలి....**
**-భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల సాగునీరు అందక పంటలన్నీ ఎండిపోతున్నాయని భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం రోజు భువనగిరి మండలంలోని 8 గ్రామాలలో సాగునీరు లేక ఎండి ఎండిపోయిన పంటలను జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి శేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం భగీరథ పథకం తీసుకొచ్చి చెరువులను నింపి , ప్రతి ఎకరానికి సాగునీరు , ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించిందని తెలిపారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సాగునీరు , త్రాగు నీరు లేక ప్రజలు అల్లల్లా డిపోతున్నారని , చేతికొచ్చిన పంట నీరు లేక ఎండిపోవడంతో రైతులంతా బోరున విలపిస్తున్నారన్నారు. రైతులు పంటలతో పాటు , పశువులను కూడా సాదుకుంటూ , మదర్ డైరీకి పాలు పోస్తున్నారని తెలిపారు. మదర్ డైరీకి పాలు పోసిన రైతులకు ఇప్పటివరకు ఐదు బిల్లులు చెల్లించాల్సి ఉందని , ఇటు పంటలు ఎండిపోవడంతో , పెట్టిన పెట్టుబడి రాక , పాల బిల్లులు రాక రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగని చెప్పాడని , ఆయన శిష్యుడైన రేవంత్ రెడ్డి కూడా అదే విధానాన్ని పాటిస్తున్నాడని వారు ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని , అధికారులను కూడా సమన్వయం చేయలేకపోతున్నాడని వారు విమర్శించారు. సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోవటంతో , రైతులు తమ పంట పొలాలను పశువులకు వదిలేసారని తెలిపారు. ఇంత జరుగుతున్నా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మొద్దు నిద్ర పోతున్నాడని , రైతులు గోడును ఏమాత్రం పట్టించుకోవట్లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అనిల్ కుమార్ రెడ్డి మేల్కొని , పంటలను పరిశీలించి , వెంటనే రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. వారం రోజుల లోపల రైతులకు నష్టపరిహారం చెల్లించటం తో పాటు , మదర్ డైరీ నుంచి పాడి రైతులకు పాల బిల్లులు ఇప్పించకపోతే , రైతులతో కలిసి కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి కెజిబివి కాలేజీలో మహిళదినోత్సవవేడుకలకుహాజరైనసుంకిరెడ్డిరాఘవేందర్ రెడ్డి




**మార్చ్.08. మన వార్త ప్రతినిధి**
ఐక్యత ఫౌండేషన్ సహకారంతో2,00,000 లక్షలతోకె.జి.బి.వి. కలశాల విద్యార్థినులకు రియూజబుల్ శానిటరీ నాప్కిన్స్ కిట్స్ పంపిణీ
యత్ర నార్యంతు పూజ్యంతే రమంతేతత్రదేవతాఅంటూమహిళామూర్తులందరికి అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీఎక్కడగౌరవించబడుతుందో అక్కడదేవతలనుపూజించినట్లేననిమహిళలు కుటుంబాలకే కాదు,దేశానికి వెన్నెముక లాంటి వారని.సమాజాన్నితీర్చిదిద్దడంలోఅభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో మహిళల బలం,సహనం,శక్తిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం కీర్తిస్తుందని పేర్కొంటూ,మహిళలు కుటుంబాలకే కాదు, ఎదుగుతున్న దేశానికి కూడా వెన్నెముక వంటి వారని అభివర్ణించారు,మహిళల గొప్పతనాన్నిగుర్తిద్దామని,వారికి మద్దతుగానిలబడి,వారికలలకుచేయూతనిద్దామని,వారికి నిజమైన గౌరవాన్ని అందిద్దాంఅనిపేర్కొన్నారు,ఇవాళ ఒక్కరోజే కాదు ప్రతి రోజూ కూడామహిళలుగౌరవించుకుందామనిఅనిఈసంధర్భంగాతెలియజేశారు.ఈ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి,మరియు జూనియర్ జడ్జి శ్రీమతి కావ్య మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున సహకరిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపుతూమహిళను ఉద్దేశించి వారి విలువైన సందేశాన్ని పంచుకున్నారు.ఈకార్యక్రమంలోకెజిబివి. ఎస్.ఓ. రమాదేవి,మానవతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య ,డాక్టర్ శరత్ ,మిత్ర ఫౌండేషన్ చంద్రకాంత్ రెడ్డి,శృతిలయా కల్చరర్ అకాడమి చిత్తరంజన్ దాస్ లతో పాటు వారి వారు ఫౌండేషన్ సభ్యులు సందీప్,జగన్,శ్రీకాంత్,లతో పాటు కలశాల ఉపాధ్యాయులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్....




**-టాలెంట్ టెస్ట్ బహుమతులను ప్రధానం చేసిన ప్రభుత్వ విప్...**
**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ ని నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ఎంపికైన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శనివారం రోజు ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెస్టులో ఎంపికైన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెమోంటో లను అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలను , విద్యార్థినిలను సన్మానించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి 'టెస్టులు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పోటి తత్వం పెరిగి చదువుపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఎక్కువగా క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారు. వాటితో పాటు ఇలాంటి టాలెంట్ టెస్టులు కూడా ఎక్కువగా నిర్వహిస్తే పిల్లలకి కూడా కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇంకా జనని సంస్థ వారు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎక్కువగా నిర్వహించాలన్నారు. మీ సంస్థకు ప్రభుత్వం నుండి మా బీర్ల ఫౌండేషన్ నుండి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు జనని స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో మహిళలకే అధిక ప్రాధాన్యత



**–అస్మా తబస్సుమ్ మహిళా అధ్యక్షురాలు...**

**జహీరాబాద్, మార్చి 8 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మహిళా అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో అస్మా తబస్సుమ్ అధ్యక్షతన జరిపారు. కార్యక్రమంలో పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళా అధ్యక్షురాలిని మహీళలు సన్మానించగా, అస్మా తబస్సుమ్ మహిళలకు జ్ఞాపికలు అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అలుపెరుగని కృషి చేస్తుందని అన్నారు. సమాజంలో పురుషుడితో పాటుగా అన్ని రంగాలలో మహిళలు సమాన పాత్ర పోషిస్తున్నారని, మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు.

## త్రిశక్తి ఆలయాన్ని దర్శించుకున్న దారం గురువారెడ్డి



**–ప్రజ్ఞాపూర్ లో ఆధ్యాత్మిక వైభవం....**

**–త్రిశక్తి ఆలయ ప్రాంగణం లో భక్తుల సందడి....**

**గజ్వేల్ మార్చు 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

అమ్మ దయ ఉంటే అంత మంచి జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకుడు దారం గురువా రెడ్డి అన్నారు, శనివారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని త్రిశక్తి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారెడ్డికి చిరు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు, అనంతరం దారం గురవారెడ్డి మాట్లాడుతూ, శక్తి స్వరూపిణి అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, శ్రీ మహంకాళి మాత శ్రీ పెద్దమ్మతల్లి శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవతమూర్తుల ఆలయ నిర్మాణం, దేవతామూర్తుల ప్రతిష్ట మహొూత్సవం కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున శక్తి స్వరూపిణి అమ్మవార్లను దర్శించుకోవడం సంతోషంగా ఉందని అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు కుడిక్యాల రాములు,రామరాజు, నాగేందర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అంతర్జాతీయ మహిళాదినోత్సవం.సందర్భంగా ఈరోజు బాబు క్యాంప్ సిపిఐ పార్టీ ఆఫీస్ రజబ్ అలీ భవన్ నందు ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు. జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ గౌరవ అధ్యక్షురాలు సంపూర్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీష రత్న కుమారి ,సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి , మాజీ వార్డ్ కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మి , మాజీ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ మేడిద లక్ష్మి , ధారా లక్ష్మి , భాగ్యలక్ష్మి నిర్మల, గోనె మణి పల్నాటి వీణ షహీన్ , మద్దినేని నాగమణి షమీన పోలమూరి ధనలక్ష్మి ధర్మ శాంతి , కైసర్.

## నెల్లూరు జిల్లా వైకాపా కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యాలయంలో, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ సునంద గారి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, నెల్లూరు రూరల్ ఇంచార్జీ ఆనం విజయకుమార్ రెడ్డి గారు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ గారు, శ్రీమతి కాకాణి పూజిత గారు, మహిళా జెడ్పిటిసి సభ్యులు, మహిళా మండల పరిషత్ అధ్యక్షులు, మహిళా కార్పొరేటర్లు, పలు మహిళా నాయకురాళ్లు, తదితరులు.కార్యక్రమం ప్రారంభానికి ముందుగా మహానేత వైయస్సార్ విగ్రహానికి నివాళి.మహిళల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం.పలు రంగాలలో రాణిస్తున్న మహిళలకు ఆత్మీయ సన్మానం.అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలతో సందడిగా మారిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం.మహిళల ఉత్సాహం, ఉల్లాసాల మధ్య ఆద్యంతం అట్టహాసంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు.జగనన్నను మరలా తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవడమే తమ లక్ష్యమంటూ ప్రకటించిన మహిళలు.మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ సునంద గారు.




## ఏఐటీయూసీ నాయకులకు అభినందనలు తెలిపిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8 (మన వార్తా ప్రతినిధి)**

నిన్న సింగరేణి భవన్,హైదరాబాద్ లో యాజమాన్యం తో జరిగిన చర్చల్లో యాజమాన్యం హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, హైదరాబాద్ లో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగులకు నెలవారి మందులు ఇచ్చే ఏర్పాటు చేయడం, సింగరేణి హాస్పిటల్స్ లో వైద్యం పొందిన విశ్రాంత ఉద్యోగుల సీపీఆర్ ఎం ఎస్ కార్డ్ నుంచి నిమ్స్ టారిఫ్ ప్రకారం 40% వారి కార్డ్ నిల్వ నుంచి కోత విధించే విధానం నిలిపివేయడం వలన విశ్రాంత ఉద్యోగులకు ఎంతో ఊరట కలిగిస్తుంది. ఇందుకు కృషి చేసినందుకు.ఈ రోజు హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్లో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య , తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ లను మర్యాద పూర్వకంగా కలిసి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్,సంయుక్త కార్యదర్శి సామంతుల నర్సింగ్ రావు, గీస కనకయ్య లు ధన్యవాదాలు తెలిపినారు. భవిష్యత్తు లో కూడా రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేయాలని కోరినారు.

## జమ్మికుంటలో ఘనంగా అవోపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




**–జమ్మికుంట అవోపా అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకు సాగుదాం...**

**–అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్...**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంటలోని ఆవోపా భవనంలో అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు కరీంనగర్ జిల్లా అవోపా ప్రధాన కార్యదర్శి అయితు ఈశ్వర్ ప్రసాద్ జమ్మికుంట మండల అవోపా ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్ ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు అదనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గందె ప్రవీణ్, కుమార్ బచ్చు శివకుమార్, ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.మండల ఆవోప ఉపాధ్యక్షులుగా ఎల్గారి కృష్ణమూర్తి ఆకినపల్లి కాశీ విశ్వనాథం,గందె ప్రవీణ్ కుమార్, బచ్చు శివకుమార్,బీరవెల్లి వేణుమాధవ్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంయుక్త కార్యదర్శిగా తాడిశెట్టి సురేష్ వ్యాంసాని రమేష్, చందా శివకుమార్,యాద శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుల్లూరి చంద్రశేఖర్ యాద చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా గోలి సాంబశివుడు మాదురి జగదీశ్వర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేసినారు ఇట్టి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్,కరీంనగర్ జిల్లా ఆవోప బాధ్యులు అయిత సుధాకర్, రాష్ట్ర మాజీ బాధ్యులు రావి కంటి సురేందర్,ఆవోపా తక్షణ పూర్వ అధ్యక్షులు కె ఆర్ వి నరసయ్య, సీనియర్ సభ్యులు దేవా రామనాథం,ఆవోపా జిల్లా బాధ్యులు బాదం రమేష్ బాబు, బాదం సురేష్ బాబు, దేవునూరి సాంబయ్య ,మండల మహిళా విభాగం ప్రతినిధి రావికంటి పద్మ, లెంకలపెల్లి శరత్ కుమార్,లీగల్ అడ్వైజర్ రావికంటి మధుబాబు,మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, నూక సురేష్ బాబు ఆవోపా సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాల్వంచ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 8 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వెంకన్న 2005 - 2012 సంవత్సరం వరకు పాల్వంచ సొసైటీ డైరెక్టర్ గా వున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని మొండికట్ట (సత్యనారాయణపురం) గ్రామంలోని ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు. పూలమాల వేసి, నివాళు లర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్ పి టీ సిసభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ రౌతు రామారావు, ప్రముఖ న్యాయవాది అంబేద్కర్, ప్రభాకర్, సూరయ్య, మోహనరావు. తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉండి 15000 వేల రూపాయలు ఆర్థిక సాయం



**మార్చి 8 మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెరుమండ్ల రమేష్,అమ్మ పెరమండల లచ్చమ్మ, ఆరోగ్యంతో తెల్లవారుజామున మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. డోకూరి ప్రభాకర్ రెడ్డి, 5000 రూపాయలు. రంగారావుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శతాబ్ది టౌన్ షిప్ అధినేత శ్రీనివాస్ రెడ్డి,4000రూపాయలు, అందజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరామర్శించి వారి వంతుగా 6000రూపాయలు పెరమండ్ల రమేష్ కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ జర్నల్ సెక్రటరీ డిగ్రీ కృష్ణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫు మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి మండల సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పోతుగంటి మైసయ్య.అవంచ నర్సింహారెడ్డి, మీసేవ మల్లేష్,తుమ్మ నరసింహ, పోతుగంటి గణేష్, రమేష్, నూకం శేఖర్, కటిక వెంకటేష్, పురుషోత్తం, పోతుగంటి సురేష్, జూలపల్లి శ్రీను,మల్లేష్, యాదయ్య, చందు, శశి, భాస్కర్ సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి ప్రపంచానికి మార్గదర్శకం




**జహీరాబాద్, మార్చి 8 (మన వార్తా):** మహిళా శక్తి ప్రపంచానికి మార్గదర్శకం అని శ్రామిక విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ లక్ష్మి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ విజయ లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, మహిళల హక్కులు, సాధికారత, సమానత్వం కోసం శతాబ్దాలుగా సాగుతున్న పోరాటంలో అసువులు బాసిన మహిళామణుల స్ఫూర్తిని ఈ ప్రత్యేకమైన రోజున స్మరించుకుంటామని అన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి ఫూలే, దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి మహిళామణుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై అవగాహన కలిగించడం ఎంతో అవసరం ఉందని అన్నారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించి పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం వెంకటయ్య, కొత్తకాపు శిరీష, ఉపాధ్యాయులు అరుణ, నాగలక్ష్మి, కల్పన, రాజేశ్వరి, అనిత, మాణిక్యమ్మ, శివ శంకర్, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గుంతలమయం అయిన రోడ్లతో ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు



**జహీరాబాద్, మార్చి 8 (మన వార్తా):** జహీరాబాద్ మండలం భూచనెల్లి పారిశ్రామిక వాడలో రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని, ప్రజలు, కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే రోడ్లు, విద్యుత్తు దీపాలు వేయాలని సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్ జయపాల్ డిమాండ్ చేశారు. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్లను పరిశీలించిన అనంతరం మహిపాల్ మాట్లాడుతూ వేలాది మంది కార్మికులు, ప్రజలు తిరిగే రోడ్లు పరిశ్రమలకు విధులకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని ఉదయం ఫస్ట్ షిఫ్టు రావడం, సెకండ్ షిఫ్టు వెళ్ళేప్పుడు, నైట్ షిఫ్ట్ కార్మికులు విధులకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో పాటు లైట్లు కూడా లేక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై కింద పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్య పరిష్కారానికి టీజీఐఐసీ అధికారులు, ప్రభుత్వం బూచి నెల్లి, బూర్డి పాడు, తుంకుంట గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా పూర్తిగా పాడయ్యాయని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సందీప్ రెడ్డి మధుకర్, దేవిదాస్, రాంషెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ సిబ్బందిని సత్కరించిన సిఐ వీరప్రసాద్



**వేములవాడ మార్చి 08 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్నటువంటి మహిళా పోలీస్ సిబ్బందిని బి. వీరప్రసాద్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు జె. రమేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సత్కరించారు. ఈ సందర్భంగా గొప్పతనాన్ని వీర ప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**వేములవాడ మార్చి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** నేడు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బంది రేణుక, లహరి ప్రియా, స్వరూప లకు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్ ఐ మారుతీ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, పోలీస్ ఉద్యోగం సవాళ్ళ తో కూడుకున్నది అని మహిళ లు కూడా పోలీస్ వృత్తి లో రాణిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు అని మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కు శుభాకాంక్షలు తెలియజేశారు.


## మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్




**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజు ఆలేరు పట్టణంలోని తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మహిళలను సన్మానించి కేక్ కట్ చేసి మహిళలకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతె స్త్రీలు పూజింపబడుతారో అక్కడ సమాజం గొప్పగా అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించడం అంటే మన తల్లులను మనం సన్మానించు కోవడమన్నారు. ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయడం కొసం ఎన్నో కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవ వేడుకలు




**గంభీరావుపేట మార్చి 8 మనవార్త ప్రతినిధి** ఎల్లారెడ్డిపేట అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహణ.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని... ఎల్లారెడ్డిపేటకు చెందిన అంగన్వాడీ టీచర్లు నర్మదా కవిత సులోచన సునీతలు మా వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు సబ్బులు బిస్కెట్లు పండ్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఎల్లారెడ్డిపేట అంగన్వాడీ టీచర్లు ఆశ్రమంలో మహిళా దినోత్సవం ను జరుపుకుంటూ వృద్ధులకు మేము మీతో ఉన్నాం ఎప్పుడూ ఉంటామని భరోసాను కల్పిస్తున్న అంగన్వాడీలకు నిర్వాహకులు నర్సయ్య గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని అన్ని తానే సేవలు చేస్తున్న నర్సయ్య గౌడ్ ను అంగన్వాడీ టీచర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు.

# మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం



**–జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి...**

**వేములవాడ మార్చి 08 (మన వార్త ప్రతినిధి జయారపు శ్రీధర్ )**మెగా లోక్ అదాలత్ ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్అదాలత్ జరిగింది. అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా..... కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమని అన్నారు.కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మహిళా న్యాయవాదులను కోర్టు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, ఏపీపి విక్రాంత్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నాగుల తిరుమల్ గౌడ్ ,విద్యాసాగర్ రావు, రేగుల దేవేందర్ ,పోత్తురు అనిల్ కుమార్, గోపికృష్ణ, కటకం జనార్దన్ ,పెంట రాజు, గొంటి శంకర్ ,నక్క దివాకర్, గుజ్జ మనోహర్ ,బొడ్డు గంగరాజు ,గుండా రవి ,నాగుల సంపత్ కుమార్ ,బీమా మహేష్, గడ్డం సత్యనారాయణరెడ్డి ,గోగిఖరి శ్రీనివాస్,బొజ్జ నరేష్ , నర్సింగరావు ,మహేష్,అనిల్ ,మల్లేష్ ,జనార్దన్ ,శ్రీకాంత్ ,ఆదిత్య, నాగేంద్రబాబు ,మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ,సుజాత ,పద్మ ,సరితా ,పావని ,నయమా నాసారి ,మమత,తదితరులున్నారు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు ఉన్నారు.

## వేములవాడ ప్రాంతీయ హాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**వేములవాడ మార్చి 08( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య ఆర్ ఎం ఓ డాక్టర్ రవీందర్ మరియు డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు అందరిని ఘనంగా సన్మానించడం జరిగినది. పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేసిన అందరికీ అభినందనలు అఖిల్ మహాజన్ ఐపీఎస్



**–అఖిల్ మహాజన్ ఐపీఎస్ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది...**

**రాజన్న సిరిసిల్లమార్చి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పిగా విధులు నిర్వహించిన అఖిల్ మహాజన్ ఐపీఎస్ బదిలీ పై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు పరేడ్ లో ఎస్పి కి పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హెూం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు.ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిరసన...



**ఇల్లంతకుంట మార్చి 08 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట అనంతారం వెళ్లే మధ్య రహదారిలో బిక్క వాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని నిరసిస్తూ శనివారం రోజున అనంతారం గ్రామ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగ యువజన సంఘ సభ్యుడు అక్కెం నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం 8 సంవత్సరాల నుండి ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించి పనులను అరకొరగా నిర్మాణం చేసింది అని ఆ నిర్మాణం పూర్తి చెయ్యాలి అని గత ప్రభుత్వాన్ని ఎన్నో సార్లు హెచ్చరించాము అయిన కూడా పనులు పూర్తి చెయ్యలేదు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అనంతారం గ్రామానికి వచ్చినప్పుడు బ్రిడ్జి గురించి అడిగితే నేను పూర్తిగా చేపిస్తా అని హామీ ఇచ్చారు ఇప్పటికి కూడా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం ఎన్నోసార్లు విచారణ చేసిన కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వారు దీనిని దృష్టిన ఉంచుకొని త్వరగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామ యువజన సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి జిల్లాల్ల కి వెళ్లే ప్రధాన రోడ్డు అని నిత్యం వందలాది వాహనాలు ఈ బ్రిడ్జి పై నుండి వెళ్తాయని రోడ్డుకి పక్కలకు రక్షణ కవచం లేకపోవడంతో ఎవరైనా బ్రిడ్జి పై పడి చనిపోయే అవకాశం ఉంది అని ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే స్థానిక ఎమ్మెల్యే కావ్వంపల్లి వారికి గతం లోనే హెచ్చరిచాము అని అయినా కూడా ఎమ్మెల్యే గారి నుండి ఎలాంటి స్పందన లేదు అని ఇప్పటికి అయినా ఎమ్మెల్యే స్పందించకపోతే తీవ్ర ఉద్యమలు చేస్తాము అని హెచ్చరించారు.స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ వారి హామీ మేరకు నిరసన నీ విరమించాము అని చెప్పారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,రాజు,చింటూ,భాస్కర్,అంజి,విన్ను,కిరణ్,హరి,రాకేష్,అభి,చంద్రం,మధు,నాగరాజు,నర్సయ్య,కిట్టయ్య,జయపాల్,గణేష్,రాజ్ కుమార్,బిట్టు,అరవింద్,శివ,అఖిల్,కిరణ్,ఉపేందర్,ఎల్లయ్య,మల్లేశం,రిషి,ప్రవీణ్,అశోక్,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ పోలీసులు నూతన కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు



**–మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల్లో ధైర్యం నింపే దిశ గా బ్లూ కోల్ట్ విధులు నిర్వహించిన మహిళా సిబ్బంది..**

**–మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల్లో నూతనోత్తేజం నింపుతూ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వేములవాడ రూరల్ ఎస్సై మారుతి ....**

**వేములవాడ మార్చి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మహిళా సిబ్బంది లహరి ప్రియా, స్వరూప బ్లూ కోల్ట్ విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అని, అన్ని రంగాల్లో రాణించాలి అని మహిళా సిబ్బంది తో బ్లూ కోల్ట్ విధులు నిర్వహించడం జరిగింది. విధులలో భాగంగా పెట్రో కార్ గస్తీ, పాయింట్ బుక్ చెకింగ్, డయల్ 100, ఎం వో అఫెండర్ చెకింగ్ వంటి విధులు నిర్వహిస్తూ సమాజంలో మహిళల్లో ధైర్యాన్ని నింపే దిశగా మహిళా పోలీసు సిబ్బంది పని చేస్తున్నారు అని తెలిపారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కి తల్లులు సన్మానం



**వేములవాడ మార్చి 08 (మన వార్త ప్రతినిధి దెబ్బెట్టి ప్రవీణ్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కండేయనగర్ అంగన్వాడి స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం మరియు పిల్లలు తల్లులు అంగన్వాడీ టీచర్ కే జ్యోతి కి సందర్భంగా శాలువా కప్పి స్వీట్ తినిపించి ఉమెన్స్ డే శుభాకాంక్షలు చెప్పడం జరిగింది మరియు బద్ది పోచమ్మ వీధి అంగన్వాడి సెంటర్ లో మరియు వేములవాడ పట్టణ అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి టీచర్ మునమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు మొక్కలు నాటి తల్లులకు సన్మానాలు చేశారు ఇక్కడ అంగన్వాడి టీచర్ మునమ్మ రజిత సరస్వతి శోభ రాణి శారద సరోజన కృష్ణకుమారి శ్రీవాణి మీనాక్షి మోక్ష రాణి నాగజ్యోతి రాణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జమ్మికుంటలో ఘనంగా అవోపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




**-అవోపా అభివృద్ధికి అందరం కలిసి ముందుకు సాగుదాం...**
**-అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్...**
**జమ్మికుంట, మార్చి8(మనవార్త )**
జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జమ్మికుంట మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంటలోని ఆవోపా భవనంలో అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులు కరీంనగర్ జిల్లా అవోపా ప్రధాన కార్యదర్శి అయితు ఈశ్వర్ ప్రసాద్ జమ్మికుంట మండల అవోపా ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్ ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు అదనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గందె ప్రవీణ్, కుమార్ బచ్చు శివకుమార్, ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.మండల ఆవోప ఉపాధ్యక్షులుగా ఎల్గొరి కృష్ణమూర్తి ఆకినపల్లి కాశీ విశ్వనాథం,గందె ప్రవీణ్ కుమార్, బచ్చు శివకుమార్,బీరవెల్లి వేణుమాధవ్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంయుక్త కార్యదర్శిగా తాడిశెట్టి సురేష్ వ్యాంసాని రమేష్, చందా శివకుమార్,యాద శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుల్లూరి చంద్రశేఖర్ యాద చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా గోలి సాంబశివుడు మాడురి జగదీశ్వర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేసినారు ఇట్టి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్,కరీంనగర్ జిల్లా ఆవోప బాధ్యులు అయిత సుధాకర్, రాష్ట్ర మాజీ బాధ్యులు రావి కంటి సురేందర్,ఆవోపా తక్షణ పూర్వ అధ్యక్షులు కె ఆర్ వి నరసయ్య, సీనియర్ సభ్యులు దేవా రామనాథం,ఆవోపా జిల్లా బాధ్యులు బాదం రమేష్ బాబు, బాదం సురేష్ బాబు, దేవునూరి సాంబయ్య ,మండల మహిళా విభాగం ప్రతినిధి రావికంటి పద్మ, లెంకలపెల్లి శరత్ కుమార్,లీగల్ అడ్వైజర్ రావికంటి మధుబాబు,మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, నూక సురేష్ బాబు ఆవోపా సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జమ్మికుంటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**జమ్మికుంట, మర్చి8(మనవార్త )**
జమ్మికుంట పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిన్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ నందు బ్రాంచ్ చైర్మన్ డి. రాజేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళలకు మహిళా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాబోయే కాలంలో స్త్రీలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జ్ఞానవంతులు కావాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కే రాధమ్మ టి లక్ష్మి జీడి కొమరమ్మ పోచమ్మ రాధమ్మ లను పూలమాలలతో సత్కరించారు. ఈ సమావేశానికి పెరగా చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ లు విద్యాసాగర్, ఖాదర్ ఖాన్, సీనియర్ నాయకులు టి వెంకటస్వామి, మొయినుద్దీన్, బి సమ్మయ్య కాజా మొయినుద్దీన్, పరశురాములు ఎస్ రాజయ్య, ఎస్ పోశయ్య సోమయ్య మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, ఖాన్కర్ చారి,మార్చి8, మనవార్త.**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళా అభివృద్ధి, సాధికారత కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మంత్రి స్వీట్లు పంపిణీ చేశారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంధం పుష్ప మన్యం కార్యదర్శి మంజుల, పార్వతి దేవి,సునీత మల్లెల, జయ శ్రీ,రాజలక్ష్మి, రాధిక, ఈశ్వరమ్మ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, సలహా దారులు సంగీతపు రాజలింగం, ప్రధాన కార్యదర్శి ఉప్పల రావు, శ్రీకాంత్,గ్యార శ్రీనివాస్ అశోక్ గౌడ్,అజయ్ కార్తిక్,గౌతం సింగ్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర లింగాపురం లో మహిళలలకు సన్మానం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా






**గంభీరావుపేట మార్చి 8 మన వార్త ప్రతినిధి**
సముద్ర లింగాపురం గ్రామం లో విఒ సంఘ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్వీట్లు పంచుకుని కేక్ కట్ చేసి మహిళకు శాలువాలతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెల్లి రామచంద్రం, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కిషన్ గౌడ్, మాజీ సర్పంచ్ పూజం భూమరాజు, మాజీ ఎంపీటీసీ పర్సరాములు ఎర్ర వేణు, బుల్లి మల్లేశం, విజయ్ మరియు గ్రామ మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులై,చైతన్యం చెందాల్సిన అవసరం ఆసన్నమైంది ప్రభుత్వాలు ఎన్నో మారిన మహిళలపై జరుగుతున్న హత్యలు,కిడ్నప్ లు,సామూహిక అత్యాచాలు,వరకట్న చావులు,సహోచరుల,పై అధికారుల వెదింపులు,కిచక గురువుల లై%శీ%గిక హింసలు, వైద్యుల అరాచకాలు,దోపిడి దొంగల విభత్సవాలు,మత్తులో కామాంధులు అవిద్యాపరుల పాశవిక సంఘటనలు,విద్యాలయాల్లో ర్యాగింగులు,చీటింగ్ లు,వన్ సైడ్ లవ్వులు,యాసిడ్ దాడులు,ప్రేమోన్మాదులు హత్యలు,బాల్య వివాహాలు, గర్భంలో ఆడ శిశు హత్యలు,గృహ హింసలు,రాజకీయంగా అణిచివేతలు మొదలైన ఎన్నో సమస్యలు నేటికి మహిళలకు నిత్యం ఎదో ఒక దగ్గర జరుగుతున్న వార్తలు వినని రోజు లేదు,అన్ని రంగాల్లో సమానమని చెప్పకుంటున్నప్పటికి ఇన్ని సమస్యలకు నిత్యం బలౌతు, మహిళలు మాత్రం పట్టపగలు ఒంటరిగా తిరిగే పరిస్థితి కరువైంది,కనుక మహిళలు చైతన్య వంతులు కావలసిన అవసరం ఉన్నదని అన్నారు, మహిళలు సంఘటితంగా తయారైతే సాదించలేనిది లేదు,సావిత్రి భాయి పూలే,భీమబాయి.జాన్సీ లక్ష్మీబాయి రాణిరుద్రమదేవి,సమ్మక్క,సారలమ్మ, పూలన్ దేవి,,సాకలి. ఐలమ్మ,ఎందరో అమరులైన వీరనారిమణులు,అన్యాయాన్ని ఎదిరించి చరిత్రలో నిలిచిపోయారు,వారి స్పూర్తితో సమస్యల సాధన కోసం మహిళ ఉద్యమాలు ప్రజాస్వామ్య పద్దతిలో నిర్మించుకొని పోరాడాలి,పోరాడితే పోయేది ఏమి లేదు మహిళల సమస్యలు తప్ప,ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పగణించి దోషులకు కఠిన శిక్షలు అమలు చేయాలి, జన సమూహాల, కూడలిలా,మార్కెట్ లల్లో, బాస్ స్టాండు, రైల్వే స్టేషన్లో, సినిమా హాల్లో,హెూటల్లో, బ్యాంకుల్లో,విద్యాలయాల్లోమొదలైన అనేక ఇతర జన సంచార ప్రాంతాల్లో నిఘాను పెట్టి సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తు రక్షణ టీములను పటిష్టంగా ఏర్పాటు చేయాలి,పాఠశాల స్థాయి నుండి సాటి మహిళలపై ఒక సద్భవన కలుగు విదంగా విద్యాబోధనలో ఒక అంశంను పెడుతూ,అలాగే ఇంట్లో తల్లిదండ్రులు ఆడ, మగ బిడ్డల సంరక్షణలో పెంపకంలో తప్పొప్పులు, వావి వరుసలు పాటిస్తూ, పరాయి స్త్రీలను గౌరవించాలనే సత్ప్రవర్తన తో కూడిన ఆలోచన విదానంను అలవర్చాలన్నారు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నేతృత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు వడ్డీలేని ఋణాలు, ఉచిత200 యూనిట్ల గృహానికి కరంటు, ఉచిత బస్ ప్రయాణం, 500రూ:లకే వంట గ్యాస్,ఈ రోజు మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీకార్పొరేషన్ లలో పెట్టి లాభాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే విధానంగా పథకంను ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా లాంచ్ చేయడం జరిగింది ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నారన్నారు,ఈ సందర్భంగా గ్రామంలో మహిళ ఉద్యోగులను,మహిళా వివో సంఘాల లీడర్ల ను,అంగన్వాడీ టిచర్లను,ఆయాలను,ఆశ వర్కర్లను, పోస్టు బిపియం మేడమ్ ను,వి ఆర్ ఏ లను,గ్రామ పంచాయతీ సిబ్బందిని,రేషన్ డీలర్ల ను,వివిధ సంఘాల బాధ్యతల్లో పనిచేస్తున్న మహిళలను ఈ రోజు సత్కారించుకోవడం గర్వకారణమని ఈ సందర్భంగా వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## కల్వకుర్తిలో ప్రభుత్వ ఖజానాను గండి కొడుతున్న రైస్ మిల్లర్లు



**మార్చి 8 మన వార్త ప్రతినిధి.**
**-ఆర్ఆర్ యాక్ట్ నోటీసుల పై స్టే.కస్టమ్ మిల్లింగ్ వడ్లు మాయం...**
**-భాగస్వాములుగావ్యవహరిస్తున్న అధికారులు...**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ కొరకు ఇచ్చిన వడ్లను వివిధ రంగాలలో పెట్టుబడుల కోసం అమ్ముకొని,దిగువ తరగతి వారికి అందించే రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తూ కస్టమ్ మిల్లింగ్ కింద సివిల్ సప్లై గోదాములకు తరలిస్తున్నట్లు పలు కథనాలు విన్నాము.మరికొన్ని రైస్ మిల్లుల యజమానులు నేటికీ కోట్లలో బకాయి ఉండి మరాడించి పెట్టాల్సిన బియ్యం పెట్టకుండా ఉన్న వారికి రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చినట్లు అందుకుగాను సమన్వయకర్త తో పాటు ఇతర మిల్లర్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుంచి స్టే తెచ్చుకున్నట్లు పట్టణంలో బహిరంగచర్చలుజరుగుతున్నాయి.అధికారులు అధికారికంగా నోటీసులు జారీచేసి వాటి నుండి తప్పించుకునే మార్గాన్ని సైతం తగు సూచనలు సలహాలు ఇచ్చినట్లు గుసగుసలువినిపిస్తున్నాయి.అధికారులు మిల్లర్ల యజమానులకు తొత్తులుగాపనిచేస్తున్నారా,లేదావీరుకూడాభాగస్వాములుగా ఉన్నారా? పలుఅనుమానాలువ్యక్తంచేస్తూపట్టణవాసులుచర్చించుకుంటున్నారు.కాగా జిల్లాకు వెళ్లే రహదారి తర్నికల్ గ్రామానికి దగ్గరగా ఉన్న నూతనంగా నిర్మించిన యజమాని విద్యుత్ కనెక్షన్ లేని సమయంలోనే కోట్ల రూపాయల విలువగల వడ్లు తీసుకొని నేటికీ బియ్యం పెట్టకుండా మీనిమేషాలు వేస్తూ బకాయి ఉండి ప్రశ్నిస్తున్న కిందిస్థాయి అధికారులపై ఒత్తిడి చేస్తూ రాజకీయ పలుకుబడితో జిల్లాస్థాయి అధికారులను గుప్పెట్లో పెట్టుకొని చక్రం తిప్పుతున్నట్లు తోటీ రైస్ మిల్లర్లుమాట్లాడుకుంటున్నారు.మొత్తం మీద అధికారులు రైస్ మిల్లర్లు కలిసి ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారా అన్నచందంగా వారి వ్యవహార శైలి విషదీకరిస్తుందని, కనీసం ఏ మిల్లు యజమాని ఎంత బకాయి ఉన్నాడో అరచేతి పిడికిలిలో ఉన్న గీతల వలె ఎవ్వరికీ తెలియకుండా అధికారులు అతి జాగ్రత్త పడడం వీరి బంధాలకు దోహదం పడుతుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మిల్లులలో ధాన్యం ఉందా లేదా అని తనిఖీ చేసే సమయంలో గుట్టు చప్పుడు కాకుండా వచ్చి ధాన్యము ఉన్నట్లుగా రికార్డులు రాసుకొని కనీసం దేశానికి నాలుగో పిల్లర్ అయినా వారికి కూడా సమాచారం అందించకపోవడంతో అధికారులకు, రైస్ మిల్ యజమానులకు మధ్య బంధుత్వ బాంధవ్యాలు మరింత బలపడుతున్నాయని చెప్పకనే చెబుతున్నాయి.

## త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు....



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసేలా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం..అర్హులను ఎంపిక చేసింది. తొలి విడతలో ఇప్పటికే 72,045 మంది లబ్ధిదా రులకు అధికారులు ఇళ్లను మంజూరు చేశారు. ప్రస్తుతం అర్హుల లిస్టు ప్రకటించిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాల్లో అర్హుల ఎంపికపై అధికారులు దృష్టి సారించారు. తొలి విడతలో ఇంటి స్థలం ఉన్న వారికి ఇళ్లు మంజూరి చేసేలా అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు. తాజాగా..రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరిపై కీలక విషయాన్ని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త అందించారు. మరోవారం రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అర్హులైన వారిని ఎంపిక చేసి , పనులు మొదలు పెడతామన్నారు. జాబితాలో పేర్లు రానివారికి ఆందోళన అవసరం లేదని , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. మరో విడతలో లబ్ధి దారులను గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైనా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కీలక విషయాన్ని చెప్పారు. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో ఇంది రమ్మ రాజ్యం తెచ్చుకొని సరిగ్గా 15 నెలలు అవుతుంది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## పోయిన పర్సును అందజేసిన ఆలయ సిబ్బంది



**వేములవాడ మార్చి 08 (మన వార్త ప్రతినిధి: జయరపు శ్రీధర్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా:వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ లో, ప్రతినిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు రాజన్న దర్శనానంతరం, శ్రీ బద్ది పోచమ్మఅమ్మవారికిమొక్కుబడులు చెల్లించుకుంటారు.ఈరోజు వరంగల్ పట్టణానికి చెందిన ఓ భక్తురాలు బద్ది పోచమ్మ ఆలయంలో తన పర్సును పోగొట్టుకుంది. ఈ పర్సు ఆలయంలో డ్యూటీచేస్తున్నవారికి, హెూంగార్డు శ్రీనివాస్ గొట్టం శంకర్ కు దొరకడంతో వారు పర్సును ఆ భక్తురాలకు అందజేశారు. వీరిని పలువురు అధికారులు ప్రశంసించారు

## మల్లాపూర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**–మహిళలకు చీరల పంపిణీ,అన్నదానం కార్యక్రమం...**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి8, మనవార్త.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మల్లాపూర్ వార్డు కార్యాలయంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలతోనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా ప్రభుత్వని రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు బీఆర్ఎస్ సీనియర్ నేత బోదాసు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. చిగుళ్ల శ్రీనివాస్ (హమాలి శీను) ఆధ్వర్యంలో మహిళలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు కోటేశ్వరి,తులసి నిర్మల నాగమణి,సంధ్య,బీఆర్ఎస్ నేతలు తండా వాసుగౌడ్, కటార్ల భాస్కర్,నర్సింగరావు, ఎండి ఉస్మాన్, రాపోలు శీను, లక్ష్మణ్ యాదవ్, రఘు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట మార్చి 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నారని ఎస్సై శ్రీకాంత్ గౌడ్,మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ లు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.మహిళలు అక్షరాస్యులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు.మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రాధాన్య తీస్తుందన్నారు.మహిళలు వివక్షతకు గురైతే చట్టాలు రక్షణ కల్పిస్తాయన్నారు. సృష్టికి మూలాధారమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడే సకల సంపదలు ఉంటాయన్నారు.ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనిధిలతో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులను సత్కరించిన కేయూ ఇన్స్పెక్టర్, సిబ్బంది




**హనుమకొండ మర్చి 08(మనవార్త ప్రతినిది):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేయూ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న 11 మంది మహిళ ఉద్యోగులను శనివారం సాయంత్రం శాలువాలు, చీరలతో కేయూ పోలీసు సిబ్బందితో కలసి సత్కరించారు ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ . అనంతరం కేక్ కట్ చేసి వారికి తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్సైలు రవీందర్,శ్రీకాంత్, మాధవ్, సిబ్బందిమల్ల రెడ్డి,సంపత్,పాషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం....



**–నేడొక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వరంగల్ , ఖమ్మం , నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. కావునా ఈ నెల 10వ తేది న ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి , వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

## గజ్వేల్ సహారా బ్రాంచ్ ఖాతాదారులకు అండగా ఉంటాం ఫీల్డ్ ఆఫీసర్స్



**గజ్వేల్ మార్చు 08(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సహారా ఇండియా గజ్వేల్ బ్రాంచ్ ఫీల్డ్ అఫీసర్లు శనివారం గజ్వేల్ మాట్లాడుతూ చాల రోజుల నుండి సహారా ఇండియా డిపాజిట్ దారులకు,డిపాజిట్ చేసిన మెచ్యూరిటీ అమౌంటు తిరిగి పొందటంలో చాలా ఆలస్యం అవుతున్నది. కాబట్టి తమ డబ్బులు తిరిగి వస్తాయని నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుంది.ఇది వాస్తవమే, కానీ దీన్ని అవకాశంగా తీసుకుని కొంతమంది దురుద్దేశంతో నష్టపరచాలని,బురద జల్లుతూ, టార్గెట్ చేస్తూ సహారా ఇండియా కస్టమర్స్ ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ఇక్కడ ఆలస్యంగా నైనా వంద శాతం అందరికీ తమ డబ్బులని తిరిగి పొందే అవకాశం ఉన్నది. ఎందుకంటే గౌరవనీయులైన సెంట్రల్ హోమ్ మినిస్టర్ అమిత్ షా గారు ఏర్పరిచిన సహారా రిఫండ్ పోర్టల్ ద్వారా ఇప్పటికే చాలా డబ్బులు రావడం జరిగింది. సహారా ఇండియా కి సుప్రీం కోర్టులో లీగల్ ఇష్యూ ఉన్నది కాబట్టి, ఈరోజు సహారా ఖాతాదారులందరికీ సరైన టైంలో మెచ్యూరిటీ డబ్బులు ఇప్పించలేకపోతున్నాము. సుప్రీంకోర్టు ఆదేశంతో సెబి ట సెక్యూరిటీ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఊ కి దాదాపు 20 వేల కోట్లు మొత్తాన్ని కష్టమర్స్,కి చెల్లించడం కోసం డిపాజిట్ చేయడం జరిగింది. ఇంకొక విషయం సహారా పై నమ్మకం ఉన్న కస్టమర్లు ఇంతకుముందే ఓపెన్ చేసిన నెలవారి ఖాతా డబ్బులు కొంత మంది కంటిన్యూగా చెల్లించుచున్నారు. దీనికి సంస్థ ద్వారానే కంప్యూటర్ జనరేటెడ్ రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఆ వచ్చే కొద్దిపాటి కలెక్షన్ అమౌంట్ డిపాజిటర్లకే చెల్లించడం జరుగుతుంది. కస్టమర్లకు బ్రాంచ్ నుండి సర్వీస్ అవసరం ఉన్నందున,గజ్వేల్ బ్రాంచ్ లో మేనేజర్ లేరు కాబట్టి,సీనియర్ కార్యకర్తలమైన, మేము అందరం బ్రాంచ్ ని నడపడం జరుగుతుంది.సుప్రీంకోర్టు ఆదేశానుసారంగానే ప్రతి కష్టమర్కి చెల్లింపులు జరుగుతాయి కాబట్టి, సుప్రీంకోర్టు ఆర్డర్ ఉన్నందున దీనిని ఎవరు అతిక్రమించే వీలు లేదు కాబట్టి దీనికి ప్రతి ఒక్కరు సహకరించగలరు అని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట చారి, అశోక్,మల్లేశం,లక్ష్మణ్,జితేందర్,మల్లికార్జున్,ప్రసాద్,సతీష్,స్వామి గౌడ్, విజయ్ కుమార్, శ్రీనివాస్,నర్సింలు,స్వామి, ఉపేందర్,రమేష్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## మేప ములుగు జిల్లా నూతన అధ్యక్షులుగా విరబోయిన రాజేందర్



**ములుగు మార్చి 8 మనవార్త**
ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రపోసినల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఇందులో భాగంగా ములుగు జిల్లా నుండి ములుగు జిల్లా మేప అధ్యక్షులుగా ముదిరాజ్ రిటైర్డ్ ఆర్మీ విరబోయిన రాజేందర్నియమితులయ్యారు.జిల్లా కోశాధికారిగా రాణబోయిన నారాయణస్వామి,జిల్లా కన్వీనర్ గా రెడ్డి శ్రీనివాస్, జిల్లా ఈసీ మెంబర్లుగా రాకేష్, చిలుక కుమారస్వామి, కారుపాకుల సురేష్ నియమితులయ్యారు.మేప వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ చేతుల మీదుగా ములుగు జిల్లా మేప బాధ్యతలను తీసుకోవడం జరిగింది.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, మర్చి 8(మనవార్త )**
జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అధ్యక్షులు అయితు రమేష్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ముందుకు వెళుతూన్న మహిళలకు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు పోవడం ఆనందానంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో కాని ప్రతి కుటుంబంలో కానీ మహిళల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు.ప్రతీ ఒక్కరం మహిళలను గౌరవించడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారి మరియు ఆర్యవైశ్య ప్రముఖులు,వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.